క్లుప్తంగా

గరిడేపల్లి మండలంలో వర్షం

గరిడేపల్లి : మండలంలో మంగళవారం వర్షం కురిసింది. గత కొన్ని రోజులుగా ఎండ వేడిమితో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు వర్షం పడటంతో కొంత ఉపశమనం లభించింది. రైతులు సైతం వ్యవసాయ పనులకు సిద్ధమవుతున్నారు.

6న జునోసిస్ వ్యాధులపై అవగాహన శిబిరం

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రాంతీయ పశు వైద్యశాలలో జూలై 6న జునోసిస్ వ్యాధులపై అవగాహన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు పశు వైద్యాధికారి కె.శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అదేరోజు పెంపుడు కుక్కలకు రేబీస్ వ్యాధి నివారణ టీకాలు ఉచితంగా వేయనున్నట్లు పేర్కొన్నారు.

కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్ నియామకంపై హర్షం

కోదాడఅర్బన్ : బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుడిగా ఈటల రాజేందర్ నియామకం కావడం పట్ల కోదాడ నియోజకవర్గ కన్వీనర్ కనగాల నారాయణ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి, రాజేందర్‌ల నాయకత్వంలో తెలంగాణలో బీజేపీ పరుగులు పెడుతుందని ఆకాంక్షించారు.

పశువులకు గాలికుంటు టీకాలు వేయించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని వేపలసింగారంలో బుధవారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మండల పశు వైద్యాధికారి డాక్టర్ కె.శ్రీనివాసరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం నుంచి 10వ తేదీ వరకు టీకాలు వేయనున్నట్లు చెప్పారు. పశువులకు వాటి యజమాలను తప్పనిసరిగా టీకాలు వేయించాలని సూచించారు.

సీపీఎం సీనియర్ నాయకుడు నాగయ్య మృతి

నడిగూడెం : మండలంలోని బృందావనపురం గ్రామానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకుడు మామిడి నాగయ్య(88) గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి పలువురు సీపీఎం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బెల్లం కొండ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ బెల్లం కొండ హనుమయ్య, నాయకులు కొరట్ల శ్రీనివాస్, కాసాని కిషోర్, బొడ్డు వెంకటనారాయణ, ముసుకు వీరస్వామి, తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కోశాధికారి అరవింద్‌రెడ్డి

గరిడేపల్లి : మండలంలోని పానుగోడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన రాంసైదులు, చిలక లింగమ్మల పెద్దకర్మకు గాను జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ తరఫున ఆ ఫౌండేషన్ కోశాధికారి జోగు అరవింద్‌రెడ్డి బాధిత కుటుంబసభ్యులు రాంరజితకు రూ.10 వేలు, చిలక పుల్లయ్యకి రూ.5 వేల ఆర్థికసాయాన్ని మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సైదులు, రాంబాబు, రవి, వెంకన్న, నందిపాటి సైదులు, మధు, నరేష్, శ్రీను, జానీ, జాన్ షరీఫ్, జానకమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేసిన మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన

హుజూర్‌నగర్ : విద్యార్థుల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి అన్నారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వ నుంచి మంజూరైన ఉచిత నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జె.నాగేశ్వరరావు, కౌన్సిలర్ డి.మంగమ్మ, హెచ్‌ఎం ఉదయశ్రీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

7న కలెక్టరేట్ ఎదుట ధర్నా

మోతె : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట జూలై 7న నిర్వహించ తలపెట్టిన మహా ధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ అనుబంధ సంఘం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ఒగ్గు సైదులు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో రెండు కార్మిక శాఖ కార్యాలయాలు ఉన్నప్పటికీ వాటిలో అవినీతి రాజ్యమేలుతోందని ఆరోపించారు. కార్మిక శాఖ కార్యాలయాలు అవినీతిపరులకు అడ్డాగా మారాయని ఆయన పేర్కొన్నారు. ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు అనేకసార్లు చెప్పినా వారు పట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వ కార్మిక శాఖ కార్యాలయాల్లో దళారులు అవినీతికి పాల్పడటాన్ని నిరసిస్తూ సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

జాతీయ రహదారిపై హడల్!

హైవేపై సూర్యాపేట- కోదాడ మధ్య వరుస రోడ్డు ప్రమాదాలు

- భయాందోళనలో ప్రయాణికులు, పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు
- నివారణ చర్యలు చేపట్టాలని వేడుకోలు



కొరమబండ జంక్షన్ వద్ద నిబంధనలకు విరుద్ధంగా రోడ్డు దాటుతున్న లారీ

మునగాల : జాతీయ రహదారిని నాలుగులేన్లగా విస్తరించినా రోడ్డు ప్రమాదాలు రోజురోజుకు పెరుగుతుండడంతో ప్రయాణికులు, హైవే పక్కనే ఉన్న గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. రహదారి విస్తరణ అనంతరం హైవేపై ప్రయాణించే వాహనాలు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తుండంతో ప్రమాదాల సంఖ్య పెరిగిపోతోంది. దీంతో పలువురు క్షతగాత్రులు కావడమే కాక మృత్యువు ఒడికి చేరుతున్నారు. సూర్యాపేట–కోదాడల మధ్య ఏదో ఒక ప్రాంతంలో నిత్యం రహదారిపై ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా కార్లు, బస్సులు అతివేగంతో ప్రయాణిస్తుండం పరిపాటిగా మారింది. ముఖ్యంగా గ్రామాలలో రోడ్డు దాటే సమయంలో కనులు మూసి తెరిసే లోపులో అతివేగంతో ప్రయాణించే వాహనాల వేగానికి బలికావల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా అక్కడక్కడ కొందరు వాహనాల డ్రైవర్లు నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపడం కూడా ప్రమాదాలు చోటుచేసుకోవడానికి కారణంగా తెలుస్తోంది.

బలి అవుతున్న ముగజీవాలు..

ఇక గ్రామాల శివారుల్లో వాహనాల అతివేగానికి ప్రతిరోజు ఏదో ఒకచోట మూగజీవాలు బలి అవుతునే ఉన్నాయి. కొందరు పశువులను రహదారి మధ్యన గల డివైడర్లపై మేపుతుండటంతో ప్రమాదాలు మరింత పెరుగుతున్నాయి. దీంతో వేలాది రూపాయలతో కొనుగోలు చేసిన పశువులు మరణిస్తున్నాయి. జాతీయ రహదారిపై అతివేగాన్ని నియంత్రించాల్సిన అధికారులు నిద్రమత్తులో జోగుతూ మామూళ్లకే పరిమితం కావడంతోనే ఇలా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికార యంత్రాంగం నిద్రమత్తు వీడి రహదారిపై వెళ్లే వాహనాల వేగాన్ని అదుపుచేసి ప్రమాదాలను నియంత్రించాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి



జాతీయ రహదారిపై ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి. హైవేపై అతివేగంగా ప్రయాణించే వాహనాల వేగాన్ని నియంత్రించాలి. ముఖ్యంగా కార్ల ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. కనీసం గ్రామ సరిహద్దులలో వేగ నియంత్రణ పద్ధతిని అమలు చేయాలి. ఇందుకోసం హైవేపై స్పీడ్ గన్‌లు ఏర్పాటు చేయాలి. కూడళ్ల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలి.

– చింతకాయల ఉపేందర్, సర్పంచ్ మునగాల

మైహోం పరిశ్రమకు ఎక్సలెన్సీ అవార్డు



మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న మైహోం పరిశ్రమ ప్రతినిధులు

మేళ్లచెరువు : కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సీఎస్సార్) విభాగంలో మండల పరిధిలోని మైహోం సిమెంట్ పరిశ్రమ ఎక్సలెన్సీ అవార్డు అందుకున్నట్లు యూనిట్ హెడ్ ఎస్. శ్రీనివాసరావు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పరిశ్రమల శాఖ, ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా మైహోం పరిశ్రమ టెక్నికల్ డైరెక్టర్ వీఎస్.నారంగ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీనారాయణలు అవార్డు అందుకున్నట్లు చెప్పారు. పరిశ్రమ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి చేసినందుకు గాను, మెడికల్ క్యాంపుల ఏర్పాటు, తదితర సేవలు అందిస్తుందుకు ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేసిందన్నారు. అవార్డు రావడానికి కృషిచేసిన కార్మికులకు, ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆషాడమాసం బోనాలు



బోనాలతో ఆలయానికి వెళ్తున్న మహిళలు

హుజూర్‌నగర్ : ఆషాడమాసం సందర్భంగా పట్టణంలోని 23వ వార్డులో ఎల్లమ్మ తల్లికి మహిళలు మంగళవారం బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల వీరయ్య, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

అధికారులకు సమ్మె నోటీస్ అందజేత



మఠంపల్లి : ఎంపీడీఓకు సమ్మె నోటీస్ ఇస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, నాయకులు



మేళ్లచెరువు : సమ్మె నోటీస్ అందిస్తున్న సీఐటీయూ నాయకులు

మఠంపల్లి : గ్రామ పంచాయతీలలో సుమారు మూడు దశాబ్దాలుగా తాత్కాలిక వేతనంతో పనిచేస్తున్న సిబ్బందిని ప్రభుత్వం జీఓ నంబర్ 60 ప్రకారం పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీఓకు ఈనెల 6 నుంచి సమ్మె చేపడుతున్నట్లు సమ్మె నోటీస్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులలో సరైన ప్రకటన రావాలని లేనట్లయితే 6 నుంచి చేపట్టే సిబ్బంది సమ్మెతో గ్రామాలు మురికి కూపాలుగా మారితే పాలకులే సమాధానం ఇవ్వాల్సింటుందన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్‌మియా, పంచాయతీ సిబ్బంది సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు ఇంటి రవి, మైసయ్య, సైదులు, మంగ, దావీదు, గురువారెడ్డి, నరసింహారెడ్డి, దేవదానం, ప్రభాకర్, శ్రీనివాసరావు, బిచ్చాలు, ఏసు, చార్లెస్, వెంకటేశ్వర్లు, నాగయ్య తదితరులు ఉన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మేళ్లచెరువు : తమ సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 6 నుంచి సమ్మె చేపడుతున్న గ్రామపంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి అనంతరం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ చంద్రకళకు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు వట్టెపు సైదులు మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో వెంకన్న, వెంకటి, మల్లికార్జున్, వెంకయ్య, ఉప్పలమ్మ,సైదులు, జ్యోతి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

హుజూర్‌నగర్ : ఆర్యవైశ్య ఆఫీసర్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోపా) ఆధ్వర్యంలో ఆర్య వైశ్య బీద విద్యార్థులకు అందజేసే ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.హనుమంతరావు, పి.శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హుజూర్‌నగర్, పరిసర ప్రాంతాలకు చెందిన ఆర్యవైశ్య పేద విద్యార్థులు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాల్లో చదివే ప్రతిభ గల విద్యార్థులు ఈ ఉపకార వేతనాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. హుజూర్‌నగర్‌లోని సాయి సంతోషి ఏజెన్సీస్‌లో దరఖాస్తు పత్రాలు లభిస్తాయని చెప్పారు.

వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్ర ప్రభుత్వం

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేద వ్యవసాయ కార్మికులను గుర్తించి వారికి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ధనుంజయనాయుడు విజ్ఞప్తి చేశారు. మంగళవారం నేరేడుచర్లలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని విస్మరించిందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 11 లక్షల మంది పోడు భూముల రైతులకు వెంటనే హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా కూలీల జీవన విధానంపై సమగ్ర సర్వే నిర్వహించి వారికి జీవిత భద్రత కల్పించాలన్నారు. సమావేశంలో సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు సింహాద్రి, శ్రీనివాస్‌రెడ్డి, రావుల సత్యం, చిలకరాజు శ్రీను, లక్ష్మి తదితరులు ఉన్నారు.

పలువురికి సన్మానం



నేరేడుచర్లలో డాక్టర్లను సన్మానిస్తున్న వాసవీ, వనితా క్లబ్‌ల సభ్యులు

నేరేడుచర్ల : జాతీయ వైద్యుల దినోత్సవంలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వైద్యాధికారులు నాగిని, శృతీలను వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు పారేపల్లి అశోక్, తడకమళ్ల పరమేశంలు పీహెచ్‌సీకి రెండు సీలింగ్ ఫ్యాన్లు బహూకరించారు. కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మన్, వీరవల్లి శ్రీలత, ప్రధాన కార్యదర్శులు గజ్జెల కోటేశ్వర్‌రావు, పాలిశెట్టి సంధ్య, కోశాధికారులు ఈగ భాగ్యలక్ష్మి, పాలిశెట్టి అశోక్, సభ్యులు శ్రీనివాస్, రమేష్, కోటేశ్వర్‌రావు, అశోక్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

మైసూర్‌లో శ్రీపాద అర్చనాదేవికి..



హుజూర్‌నగర్ : శ్రీపాదఅర్చనా దేవిని సన్మానించి ప్రశంసాపత్రం అందజేస్తున్న నిర్వాహకులు

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌కు చెందిన శ్రీపాద అర్చనాదేవిని ఇటీవల కర్నాటక రాష్ట్రంలోని మైసూరులో శ్రీశ్రీ కళా వేదిక వారు సన్మానించినట్లు తల్లిదండ్రులు శ్రీపాద పద్మావతి – రమణాచారి మంగళవారం తెలిపారు. మైసూరులో శ్రీశ్రీ కళావేదిక, ప్రభాశాస్త్రి ఆధ్వర్యంలో జరిగిన తెలుగు, కన్నడ కవితా గోష్టిలో అరచేతి విశ్వం అనే కవితా గానం చేసినందుకు గాను ఘనంగా సన్మానించి పురస్కారం, ప్రశంసాపత్రం అందజేసినట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా అర్చనాదేవిని పలువురు అభినందించారు.

మున్సిపల్ కమిషనర్‌కు..

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లను స్థానిక నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మంగళవారం శాలువా, పూలమాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు డి.సురేష్, ఉపేందర్, హనుమంతరావు, కృష్ణ, వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా రోడ్లు



హరిజనవాడలో కంకర తేలిన రోడ్డు

మునగాల : మండల కేంద్రంలోని హరిజనవాడలో రోడ్లు అధ్వానంగా తయారయ్యాయి. పలు వీధులు గుంతలమయంగా మారాయి. కెనరా బ్యాంక్ పక్క వీధిలో రోడ్డు గత కొంతకాలంగా కంకర తేలి నడవడానికి వీలు లేకుండా తయారయింది. పంచాయతీ పాలకవర్గం స్పందించి రోడ్ల మరమ్మతులు చేపట్టాలని హరిజనవాడ ప్రజలు కోరుతున్నారు.

టేకుమట్ల పాఠశాల తనిఖీ

సూర్యాపేట రూరల్ : సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులను కొన్ని ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ప్రతి ప్రశ్నకు జవాబు చెప్పడంతో సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడార ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వర్థెల్లి పద్మలీల, ఉపాధ్యాయులు చింతారెడ్డి రామలింగారెడ్డి, ఎర్రంశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీని పట్టించుకోని గత పాలకులు

- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



ఇందిరమ్మ కాలనీ ఫేస్ 1లో వేసిన రోడ్డును పరిశీలిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ గత పాలకుల కాలంలో నిర్లక్ష్యానికి గురైందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఇందిరమ్మ కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని అక్కడి ప్రజలు ఇటీవల మంత్రికి విన్నవించడంతో ఆయన స్పందించి సీసీ రోడ్ల నిర్మాణం, మౌలిక వసతుల కల్పన పనులు చేయిస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న పనులను మంగళవారం ఆయన ఇందిరమ్మ కాలనీకి వెళ్లి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాలనీలో ఇంకా ఏమైన సమస్యలు ఉన్నాయా అని అక్కడి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్, మున్సిపల్ కమిషనర్ పి. రామానుజులరెడ్డి, ఈఈజీకే డి.ప్రసాద్, డీఈ సత్యరావు, ఏఈ సుమంత్, మడ్డి శ్రీనివాస్‌యాదవ్, కడారి సతీష్‌యాదవ్, గుండగాని నాగభూషణం, మద్దూరి కుమార్, సాయి ప్రణయ్, మచ్చ రాము, బొడ్డు దుర్గ్య, కొండేటి ఏడుకొండలు, విజయ్, లింగయ్య, లక్ష్మయ్య, నాగయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

యూత్ ఉత్సవ్ పోస్టర్ ఆవిష్కరణ

సూర్యాపేటటౌన్ : నెహ్రూ యువ కేంద్రం, నల్లగొండ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా మినిస్ట్రీ ఆఫ్ యూత్, స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఈ నెల 12న సూర్యాపేటలో నిర్వహించే యువ ఉత్సవ్ పోస్టర్‌ను మంగళవారం జిల్లా కేంద్రంలో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ ఉత్సవ్‌లో డ్రాయింగ్, వ్యాసరచన, మొబైల్ ఫొటోగ్రఫీ, వక్తృత్వ, సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్ర స్థాయికి పంపనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం యూత్ అధికారి ప్రవీణ్‌సింగ్, కొండా నాయక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల ఆందోళన



కోదాడలోని సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

కోదాడఅర్బన్ : పెన్షనర్ల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ పిలుపు మేరకు మంగళవారం కోదాడలోని డివిజన్ సబ్ ట్రెజరీ కార్యాలయం ఎదుట పెన్షనర్లు నిరసన తెలిపారు. అనంతరం ఎస్‌టీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ ప్రతినెల 1వ తేదీ2న పెన్షన్ చెల్లించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నూతన పీఆర్సీని ప్రకటించి 30 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈహెచ్‌ఎస్ స్కీమ్ కింద అన్ని కార్పొరేట్ వైద్యశాలల్లో నాణ్యమైన వైద్యం అందించాలన్నారు. సీనియర్ సిటిజన్స్‌కి టీఎస్ ఆర్టీసీ ప్రయాణ టిక్కెట్లలో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. పెన్షనర్లకు ఇంక్రిమెంట్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఆ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం వెంకటరెడ్డి, కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లెబోయిన శివరామయ్య, ప్రధాన కార్యదర్శి తమ్మన బోయిన వీరబాబు, అనంతారపు కృష్ణయ్య, పి.శేఖర్, బి.రామ్మూర్తి, భూపాల్‌రెడ్డి, అంజయ్య, ఆశీర్వాదం, నాగేశ్వరరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధించాలి



కోదాడఅర్బన్ : కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



నడిగూడెం : వల్లాపురంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలను యువత సాధించాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం కోదాడ సీపీఎం కార్యాలయంలో కొమురయ్య 77వ వర్ధంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి ఎం.ముత్యాలు, శ్రీనివాస్, ఏడుకొండలు, వెంకన్న, సత్తిరెడ్డి, రాంబాబు, శరబంధారెడ్డి, ఉపేందర్, సైదులు, వెంకటేష్, తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో, వల్లాపురం గ్రామంలోని సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్ఐ కొండపల్లి గోపాలకృష్ణ, కావేరి, సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, ఎస్‌కే.సైదాహుస్సేన్, అనీఫ్, వెంకటాచారి, నాగేంద్రచారి, ఉపేంద్రచారి, నాగలక్ష్మి, జానమ్మ, కళావతి, రాధిక పాల్గొన్నారు.

సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి

హుజూర్‌నగర్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రజలు ప్రభుత్వంపై పోరాడాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు పాండు అన్నారు. మంగళవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీఎం జిల్లా నాయకులు పల్లె వెంకటరెడ్డి, దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, నాయకులు పి.హుస్సేన్, పి.వెంకటనారాయణ, అబ్రహం, వీరమల్లు, శంబయ్య, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతికి వంగవీటి రంగా కృషి



కోదాడఅర్బన్ : వంగవీటి రంగా విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాపు సంఘం నాయకులు



మునగాలలో మోహనరంగా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

కోదాడఅర్బన్ : పేదల అభ్యున్నతికి వంగవీటి మోహనరంగా కృషి చేశారని పలువురు కాపు సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కోదాడలో వంగవీటి మోహన్‌రంగా 76వ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి కాపు సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు పారసీతయ్య, తొట శ్రీను, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

రంగా ఆశయసాధనకు కృషిచేయాలి

మునగాల : వంగవీటి రంగా ఆశయసాధనకు కృషిచేయాలని వైస్ ఎంపీపీ కొలిశెట్టి బుచ్చిపాపయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన వంగవీటి రంగా జయంతి వేడుకలలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాసర్ల కోటేశ్వరరావు, మోహన్‌రంగా యూత్ అధ్యక్షుడు పసుపులేటి గోపి, సభ్యులు కందూరు అప్పారావు, పరమాత్ముల మధు, రాజేష్, వెంకటనర్సయ్య, సీతారామయ్య, సురేష్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల అభివృద్ధికి రంగా కృషి

హుజూర్‌నగర్ : అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన వ్యక్తి వంగవీటి మోహనరంగా అని పలువురు కాపు సంఘం నాయకులు అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో రంగా జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో పట్టణ మున్నూరు కాపు సంఘం నాయకులు, యువత, బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించాలి



హుజూర్‌నగర్‌రూరల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు



మఠంపల్లిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొమ్మిది ఏళ్ల పాలనలో చేసిన పలు అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని బీజేపీ హుజూర్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి కార్యకర్తలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని వేపలసింగారంలో ఆ పార్టీ నాయకులతో కలిసి కేంద్ర పథకాల కరపత్రాలను పంపిణీ చేసి మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో శక్తికేంద్రం ఇన్‌చార్జ్ అన్నెం మోహన్‌రెడ్డి, సంగిశెట్టి శ్రీనివాస్, రెగ్గల శ్రీనివాస్, బూత్ అధ్యక్షుడు మెండెం శ్రీను, నరేష్, కృష్ణానాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మఠంపల్లిలో బైక్ ర్యాలీ

మఠంపల్లి : బీజేపీ మహాజన్ సంపర్క్ యోజనలో భాగంగా మంగళవారం మఠంపల్లిలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశ ప్రజలకు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి, విస్తారక్ నాగరామకృష్ణ, మండల అధ్యక్షుడు దుండిగాల ఎల్లయ్య, ముస్కుల చంద్రారెడ్డి, ఉప్పతల పుల్లయ్య, మురళీధర్ ఉన్నారు.

హనుమంతుడికి పంచామృతాభిషేకం



చిలుకూరు : సర్పంచ్ బాబు దంపతులను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు



కోదాడఅర్బన్ : అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి నిత్య కైంకర్యాలలో భాగంగా తెల్లవారుజాము నుంచే పంచామృతాభిషేకాలు, సింధూరాభిషేకం, ఆకుపూజ, పుష్పాలంకరణ, అనంతరం మహార్నివేదన గావించారు. అనంతరం దాతల సహకారంతో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి తిరుపతయ్య, అన్నదాన నిర్వాహకుడు దేవరశెట్టి హనుమంతరావు, దాతలు అశోక్, వెన్నెల, ఆకాంక్ష, వర్షిత్, వెంకట్, పద్మ, రమణ, సత్యం, గోపమ్మ, శ్రీకాంత్, శైలజ, బిందు, ఆలయ కమిటీ సభ్యులు రామారావు, కృష్ణమూర్తి, సత్యం, చారి, వంశీకృష్ణ, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

వీరాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

చిలుకూరు : మండల కేంద్రంలోని వీరాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం సర్పంచ్ కొడారు బాబు దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా చిలుకూరు కాలువ ఒడ్డున గల అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం చేశారు.